# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- అగ్రహారం జీపీ భవనం ప్రారంభం



ఎల్లారెడ్డిపేట: అగ్రహారంలో సర్పంచ్ అమృతను కుర్చీలో కూర్చోబెట్టి అభినందిస్తున్న వినోద్‌కుమార్, నాయకులు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అగ్రహారం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ మునిగె అమృతను నూతన భవనంలో తనకు కేటాయించి సీటులో కూర్చోబెట్టి అభినందించారు. గ్రామాల్లో సకల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. ఇక్కడ ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, డీఈ శ్రీనివాస్, నాయకులు అందె సుభాష్, పిల్లి కిషన్, మునిగె దేవయ్య తదితరులు ఉన్నారు.

## 10 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబర్ 8: మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 10 కోట్లతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మద్దికుంటలో లబ్ధిదారులకు డబుల్‌బెడ్రూం ఇండ్లు పంపిణీ చేశారు. ఎన్‌హెచ్‌ఎం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన పల్లెదవాఖాన, రూ. 12.5 లక్షలతో వైకుంఠధామం, రూ. 8 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం,రూ. 8లక్షలతో మహిళ భవనం, రూ. 10 లక్షలతో గ్రంథాలయ భవనం, రూ. 10 లక్షలతో జీపీ భవనంపై అదనపు గదులు, కంపోస్ట్ షెడ్, నామాపూర్‌లో రూ. 33 లక్షలతో కేసీఆర్ ప్రగతి ప్రాంగణం, రూ. 22 లక్షలతో రైతు వేదిక, రూ. 1.5 కోట్లతో నామాపూర్ నుంచి బాలాజీ రైస్ మిల్స్ వరకు బీటీ రోడ్డు పనులకు భూమిపూజ, బందనకల్‌లో ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.33 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, రూ.1.25 లక్షలతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్‌డీఎఫ్ రూ.33 లక్షలతో నిర్మించిన కేసీఆర్ ప్రగతి ప్రాంగణం, గన్నెవానిపల్లెలో రూ. 1.20 లక్షలతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్, ఆర్‌జీఎస్‌ఏ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ. 75 లక్షలతో నిమ్మలవానిపల్లె, కొదాటివానిపల్లె మధ్యన ఒర్రెపై వంతెన నిర్మాణం, రూ.5 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ రూ.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనం రూ.12.5 లక్షలతో వైకుంఠధామం, పోతుగల్‌లో 48 మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, రూ. 33 లక్షలతో కేసీఆర్ ప్రగతి ప్రాంగణం, రూ. 22 లక్షలతో రైతువేదిక, ఎన్‌హెచ్‌ఎం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను ప్రారంభించారు. పోతుగల్‌లో రూ. 33 లక్షలతో మోడల్ జీపీ భవనం, రూ. 2.73 కోట్లతో పోచమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, వీరసముద్రం సీసీ రోడ్డు పనులు, గ్రంథాలయ భవనానికి స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశారు.

ఆయా కార్యక్రమాల్లో టెక్స్ టైల్ అండ్ పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పూర్ణచందర్ రావు, వెన్నమనేని శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచులు జనగామ భాగ్యశ్రీ, గాండ్ల సుమతి, వెల్మల విజయ, గుర్రపు వెంకటశ్వరి, రేసు లక్ష్మి, తన్నీరు గౌతంరావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, మేర్గు యాదగిరిగౌడ్, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయరామారావు, కొమ్ము బాలయ్య, భూమయ్య, నాంపెల్లి రమేశ్, అంజన్‌రావు, ఎంపీటీసీలు రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మెరుగు రాజేశంగౌడ్, కొండని బాలకిషన్, బీఆర్‌ఎస్ నాయకులు సర్వర్‌పాషా, సాదుల్ పాషా, దమ్మ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో రమాదేవి, పీఆర్ డీఈ సుదర్శన్‌రెడ్డి, ఏఈలు నరేందర్, హిమాయతుల్లా, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్: బంధనకల్‌లో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

## దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, అక్టోబర్ 8: రాజన్నసిరిసిల్ల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సహాయ పౌరసంబంధాల అధికారి, పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫొటోగ్రాఫర్), పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియోగ్రాఫర్ పోస్టు), ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను పొరుగు సేవల పద్ధతిన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీపీఆర్‌వో మామిండ్ల దశరథం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహాయ పౌరసంబంధాల అధికారి పోస్టు కోసం దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులు సాధారణ బ్యాచిలర్ డిగ్రీతోపాటు జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేసి ఉండాలన్నారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫొటోగ్రాఫర్) పోస్టు కోసం దరఖాస్తు చేసుకునే వారు కనీసం 10వ తరగతి విద్యార్హత కలిగి, ఏదైనా రిప్యూటెడ్ ఫొటోస్టూడియోలో కనీసం ఐదేళ్లు అనుభవం ఉండాలన్నారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకునే వారు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులు కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 9 సాయంత్రం 5 గంటలలోపు అర్హత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గడువు తీరిన, తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించమని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 31 మార్చి, 2024 వరకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన డీపీఆర్‌వో కార్యాలయంలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ నియమించిన జిల్లా స్థాయి కమిటీ దరఖాస్తులను పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేస్తుందన్నారు.

## పేదల పక్షపాతి సీఎం కేసీఆర్



తంగళ్లపల్లిలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస అన్నారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఏడుగురికి రూ.2.15లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి కేటీఆర్ ఆదేశాలతో వారి ఇండ్ల వద్దకు వెళ్లి అందజేసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సద్దరోజా, బీఆర్‌ఎస్ తంగళ్లపల్లి టౌన్ అధ్యక్షుడు బండి జగన్, క్యారం జగత్‌కుమార్, రెడ్డి పరశురాములు, ఎండీ హమీద్, నేరెళ్ల అనిల్‌గౌడ్, నులుగొండ శ్రీనివాస్, కనకరాజు, మహేందర్, శ్రీనివాస్, లింగం, దుర్గయ్య, రమణ, భిక్షపతి అరవింద్ తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సెస్ డైరెక్టర్ నారాయణరావు

గంభీరావుపేట, అక్టోబర్ 8: మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రామాల వారీగా విద్యుత్ వినియోగం మేరకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో రైతులకు పంట పొలాల వద్ద నూతనంగా రూ.2లక్షల5వేలతో ఏర్పాటు చేసిన ఇంప్రూవ్ మెంట్ ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సెస్ అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుకునూరి రాజనర్సు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఓరుగంటి నర్సింహులు, నేతలు వంగ సురేందర్ రెడ్డి, అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, గొడుగు దేవయ్య, మహేందర్, రాజిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



పద్మనగర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పోచయ్య, ఎంపీటీసీ ప్రసూన, నేతలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 8: తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆదివారం సర్పంచ్ ముడారి పోచయ్య, ఎంపీటీసీ సిలువేరి ప్రసూన, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. మంత్రికేటీఆర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.


## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేత



దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందిస్తున్న సెస్ డైరెక్టర్ మల్లేశం, సర్పంచ్ దినకర్, నేతలు

వీర్నపల్లి, అక్టోబర్ 8: మండలంలోని ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, సర్పంచ్ పాటి దినకర్ ఆదివారం అందజేశారు. మద్దిమల్లకు చెందిన గంగిపెల్లి లక్ష్మణ్, వీర్నపల్లికి చెందిన జక్కుల లింబాద్రికి ట్రై సైకిళ్లు అందించినట్లు వారు పేర్కొన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ బోయిని రవి, ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, వార్డు సభ్యులు రజినీకాంత్, రాజ్‌కుమార్, నేతలు రవి, అజయ్, దేవరాజు, అంజయ్య, దేవేందర్ ఉన్నారు.

## 'గృహలక్ష్మి' ప్రొసీడింగ్స్ అందజేత



గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రాజిరెడ్డి

గంభీరావుపేట, అక్టోబర్ 8: గూడులేని, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నదని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మోతె రాజిరెడ్డి అన్నారు. సముద్రలింగాపూర్‌లో 30 మంది లబ్ధిదారులకు మంజూరైన గృహలక్ష్మి పథకం చెక్కులను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసి మాట్లాడారు. అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇక్కడ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎర్ర రామానుజగౌడ్, ఉపసర్పంచ్ దేవేంద్రం, ఎంపీటీసీ ఈడిగ పరశురాములు, నేతలు కమ్మరి రాజారాం, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, వార్డుసభ్యులు ఉన్నారు.